RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 137 పేజీలు - 08 మంగళవారం 14 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## మహిళా రిజర్వేషన్లతో
# పునర్విభజన లింక్

- ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది
- పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ
- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 13:** మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం మహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మంత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ మిగతా2లో...

## బిఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే
# పరిమితం

- ఖానాపూర్ సభలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు



**తొలి అక్షరం/నిర్మల్,ఏప్రిల్ 13:** పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని మిగతా2లో...

## రాష్ట్రపతిని కలిసిన
# లోకేశ్ బృందం




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 13:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఎపి ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది. అమరావతి బిల్లు అమల్లోకి రావడంతో మిగతా2లో...

## పశ్చిమాసియాలో
# మళ్లీ యుద్ధమేఘాలు

- ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు
- ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన



**తొలి అక్షరం/వాషింగ్టన్,ఏప్రిల్ 13:** అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య మిగతా2లో...




# కూల్చివేతలు ఆపండి

## - హైడ్రాకు హైకోర్టు ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 13:** అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని నిర్మాణాల కూల్చివేతలకు అమలు చేసే విధివిధానాలు ఏమిటో చెప్పే వరకు కూల్చివేత చర్యలు ఆపాలని హైడ్రాను హైకోర్టు ఆదేశించింది. సోమవారం మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. మిగతా2లో...

# 48 గంటల్లో క్షమాపణ చెప్పాలి

## - లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 13 :** అంగన్వాడీలకు సంబంధించిన మొబైల్ ఫోన్ల కొనుగోళ్ల విషయంలో నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్టను దెబ్బతీసేలా బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తోందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి 48 గంటల్లో తనకు క్షమాపణ చెప్పాలనీ, లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీతక్క సోమవారం లీగల్ నోటీసులు పంపారు. మంత్రి తరపున అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ రిజిస్టర్ పోస్ట్ ద్వారా కేసీఆర్‌కు నోటీసు పంపారు. అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (టీజీటీఎస్) నిర్వహించిందని నోటీసులో సీతక్క పేర్కొన్నారు. టెండర్ ఎవాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ జరిగిందని గుర్తుచేశారు. ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని మిగతా2లో...

## ఐటి ఉద్యోగుల భద్రతపై
# ప్రత్యేక దృష్టి

- ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు ఉండరాదు
- ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 13:** నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ మిగతా2లో...

## వికసిత భారత్ లక్ష్య సాధనలో
# మినరల్స్ కూడా కీలకమే...

- మినరల్ రంగంలో ఆత్మనిర్భరత భారత్‌పై ప్రత్యేక దృష్టి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్, 13 :** ప్రపంచ వ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భ రత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్, మిగతా2లో...




# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

- చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి
- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- 3.80లక్షల మందికి పాస్‌బుక్‌ల జారీ: మంత్రి పొంగులేటి

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హార్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురు చూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్-ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించక పోవడం వల్లనే లోక్ సభలో మహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు.దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి.

దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క, పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే...

(మొదటి పేజీ తరువాయి)

స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియోపాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్స్‌ల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌లో రేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని.. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. పర్యావరణ అనుమతుల పక్రియను సరళీకరించడం, 24 మినరల్స్‌పై కస్టమ్స్ డ్యూటీ రద్దు చేయడం, త్వరగా ఉత్పత్తి ప్రారంభించే కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడం వంటి చర్యలు తీసుకోనున్నట్లు కిషన్ రెడ్డి వివరించారు. స్క్రాప్ నుంచి మినరల్స్ రీసైక్లింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. విదేశాల్లో మైనింగ్ ప్రయత్నాలు చేపట్టామని తెలిపారు. రక్షణ రంగం, ఎలక్ట్రిక్ వెహికల్స్, గ్రీన్ ఎనర్జీకి క్రిటికల్ మినరల్స్ కీలకమని.. ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 13:** ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం.'అని వివరించారు

# ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్‌ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్‌ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

# రాష్ట్రపతిని కలిసిన లోకేశ్ బృందం

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు ముర్ముతో భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు. అమరావతి రాజధాని ప్రజల కల అన్నారు. ఇందుకోసం రైతులు 33 వేల ఎకరాలు ఉదారంగా ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన నష్టాన్ని వివరించారు.

# 48 గంటల్లో క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. అయినప్పటికీ తన ప్రతిష్టను దెబ్బతీసేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44.42 కోట్లేనని గుర్తుచేశారు. అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది పూర్తిగా ఆధారాలు లేని ఆరోపణ అని కొట్టిపారేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక్కో మొబైల్‌ను రూ.11,650కే కొనుగోలు చేశామని వివరించారు. ఇతర రాష్ట్రాల కంటే తక్కువ ధరకు టీజీటీఎస్ ద్వారా వాటిని కొనుగోలు చేశామని వివరించారు. బీఆర్ఎస్ తన అధికారిక సోషల్ మీడియా వేదికగా తనపై చేస్తున్న దుష్ప్రచారానికి పార్టీ అధినేతగా కేసీఆరే బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో ఆయా సోషల్ మీడియాల్లో పోస్టుల ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే కేసీఆరే స్వయంగా క్షమాపణ చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో కూడా తనపై ఇలాగే తప్పుడు ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేటీఆర్ ప్రశ్నలకు తాను గట్టిగా సమాధానం చెప్పిన తర్వాతనే తనపై ఇలాంటి దాడి మొదలైందని సీతక్క గుర్తుచేశారు.

# కూల్చివేతలు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

ఏ చట్ట ప్రకారం కూల్చివేస్తున్నారో, కూల్చివేతలకు అమలు చేసే విధివిధానాలు ఏమిటో, అనుసరించే మార్గదర్శకాలు ఏమిటో తెలియజేసే వరకు కూల్చివేతలు ఆపాలని కోరింది. ప్రజావసరాలైన చెరువులు, కుంటలు, ఇతర నీటివనరులు, నాలాలు, పార్కులు, రోడ్లు వంటివి ఆక్రమణలకు గురైతే వాటి విషయంలో ముందుకు వెళ్లవచ్చని స్పష్టం చేసింది. నోటీసు ఇవ్వకుండా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన రైతు ఎంఎ షరీఫ్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై జస్టిస్ బి విజరుసేన్‌రెడ్డి సోమవారం విచారించి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. పది దశాబ్దాలనాటి ఆస్తిలో నిర్మాణమైన నీటి ట్యాంక్, కాంపౌండ్ వాల్ వంటివి హైడ్రా స్టాఫ్ తెల్లవారు జామున కూల్చేశారని లాయర్ చెప్పారు. సర్వే నెంబర్ 165 నుంచి 175, 212, 213లోని 36.37 ఎకరాల విషయంలో హైకోర్టు ఆర్డర్‌ను అడ్డంపెట్టుకుని మిగిలిన వెయ్యి ఎకరాలను కబ్జా చేసిన వాళ్లు కూడా అక్రమ నిర్మాణాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదులు చెప్పారు.దీనిపై హైకోర్టు పిటిషనర్లు సమర్పించిన వీడియోను పరిశీలించి హైడ్రా తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జీహెచ్‌ఎంసీ, మున్సిపాలిటీల చట్టం లేదంటే ఏ ఇతర చట్టాల కింద హైడ్రా విధులకు సంబంధించి ప్రామాణిక కార్యాచరణ విధానాలు లేదా మార్గదర్శకాలను కోర్టుకు నివేదించే వరకు కూల్చివేతలు చేయరాదని హైడ్రాను ఆదేశించింది. అంతర్గత రహదారులు, ప్రహరీ గోడల తొలగింపు వంటివి బలవంతపు చర్యలు చేపట్టరాదని కూడా ఆదేశించింది. సుప్రీం కోర్టుతో సహా ఇదే హైకోర్టు ఇచ్చిన పలు తీర్పుల్లో అక్రమ నిర్మాణాల తొలగింపుపై మార్గదర్శకాలను అమలు చేయాలన్న ఉత్తర్వులను అమలు చేయలేదని తప్పుపట్టింది. జీహెచ్‌ఎంసీ చట్టంలోని సెక్షన్ 374బి కింద హైడ్రాకు అధికారం దఖలైందనీ, అయితే హైడ్రా చేపట్టే చర్యలకు సరైన ప్రామాణిక విధానం ఏమిటో వందకుపైగా ఉన్న కేసుల్లో హైడ్రా హైకోర్టుకు చెప్పలేదని తేల్చింది. అందుకే ఆ విధానాలు చెప్పే వరకు కూల్చివేతలకు పాల్పడరాదని ఆదేశించింది. ఐలాపూర్ భూములకు సంబంధించి యథాతథస్థితి కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను వాయిదా వేసింది. **హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం** సూరారం గ్రామం సిద్దివినాయక నగర్‌లోని సర్వే నెంబర్ 105 పరిధిలో ఉన్న భూమి వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ముందస్తు నోటీసులు జారీ చేయకుండా పిటిషనర్ల భూమిలోకి ప్రవేశించి పబ్లిక్ నోటీస్ బోర్డు ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయడం వంటి చర్యలు తీసుకోవడాన్ని ఆక్షేపించింది. ఈ విషయాలను సీరియస్‌గా పరిగణిస్తున్నట్టు ప్రకటించింది. హైడ్రా అధికారులు ఈనెల ఆరున ముందుగా నోటీసు ఇవ్వకపోగా కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా స్థలాల వద్దకు వచ్చి ఫెన్సింగ్, బోర్డులను ఏర్పాటు చేశారనీ, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి చట్టపరమైన ప్రక్రియలను ఉల్లంఘించారని పిటిషనర్ న్యాయవాది హైకోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై హైడ్రా న్యాయవాది స్పందిస్తూ ఈ లేఅవుట్ 1978లో ఏర్పాటైందనీ, మొత్తం 102 ప్లాట్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. రెండు స్థలాలు పార్కు, ప్రజావసరాలకు చెందినవి ఉన్నాయని అన్నారు. పిటిషనర్లు రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఆ భూమి పార్కు కోసం నిర్ధేశించినది కాబట్టి దరఖాస్తును పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. రక్షణ చర్యగా ఫెన్సింగ్ చేసినట్టు వివరణ ఇచ్చారు.

# సబ్ స్టేషన్ సమీపంలో విగతజీవిగా వృద్ధుడు

**● మృతుడి వద్ద దొరకని ఆధారాలు ● ఆచూకీ కోసం పోలీసుల ఆరా**



**తొలి అక్షరం/క్రైమ్ ప్రతినిధి,ఏప్రిల్13:** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకానగర్ సబ్ స్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం ఒక గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం...సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో చిలకానగర్ సబ్ స్టేషన్ వద్ద ఒక వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది.వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు.మృతుడి వయస్సు 60 నుంచి 65 ఏళ్ల మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. **గుర్తుపట్టేందుకు ఆధారాలు:** మృతుడు నీలం, ఎరుపు రంగులు కలిగిన టి-షర్ట్, నలుపు రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. **స్థానికుల సమాచారం:** గత ఐదేళ్లుగా సదరు వ్యక్తి స్థానిక పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు విచారణలో తేలింది.మృతదేహం వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించలేదు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.ఈ వ్యక్తికి సంబంధించి ఎలాంటి వివరాలు తెలిసినా వెంటనే తమకు సమాచారం అందించాలని ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ కోరారు.

# డెలివరీ కంపెనీ తరలించాలని కాలనీ వాసుల ఆందోళన



**తొలి అక్షరం/ మేడిపల్లి/ ఏప్రిల్ 13:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శంకర్ నగర్ లోని బండి గార్డెన్ సమీపంలో ఉన్న ప్రముఖ డెలివరీ కంపెనీని ఇక్కడి నుంచి తరలించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. సోమవారం పలువురు కాలనీవాసులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకర్ నగర్ లో పూర్తిగా నివాస గృహాలు ఉంటాయని పదుల సంఖ్యలో పాఠశాలలు సైతం ఉన్నాయని, కానీ ఇక్కడ అపార్ట్మెంట్ నిర్మించిన ఓ బిల్డర్ పార్కింగుకు కేటాయించాల్సిన స్థలాన్ని డెలివరీ సంస్థకు అద్దెకు ఇచ్చాడని తెలిపారు. ఈ సంస్థ కార్యకలాపాల కోసం ప్రతిరోజు వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు వస్తుపోతున్నాయని రోడ్డుపై విచ్చలవిడిగా పార్కింగ్ చేయడంతో పాటు పలువురు మద్యం సేవించి రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయం పై సంస్థ ప్రతినిధులు సదరు బిల్డర్ తో మాట్లాడే ప్రయత్నం చేస్తే తమపై ఎదురుదాడి చేసి గాయపరిచారని ఆరోపించారు. పోలీసులు మున్సిపల్ అధికారులు ఈ వ్యవహారంపై విచారణ చేసి సదరు డెలివరీ సంస్థను అక్కడి నుండి తరలించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవి, అంజిరెడ్డి, కాలనీవాసులు వెంకటరెడ్డి, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# నీర్నంల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 13:** ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కందిమల్ల గోపాల్ రెడ్డి, రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి ఎంపీడీవో ఏ. రాములువ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ ఏపిఎం జానీ డిటిఓ రోజా రమణి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచులు గంగుల వెంకట రాజిరెడ్డి గుత్తా. నర్సిరెడ్డి సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి జిల్లా వెంకటేశం ఉపసర్పంచ్ఆవుల శ్రీశైలం యాదవ్ మాజీ సర్పంచులు ఆవుల పద్మ నరసింహ గంగుల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రామ్ సునీత శివ కుమార్ మాజీ ఉపసర్పంచ్ చల్లా అనిత సత్య ప్రకాష్ వార్డ్ నెంబర్లు బొయిని ఐలమ్మ చిన్న పాక రమేష్ నాగటిఉపేందర్ నోముల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేటను నియోజకవర్గంగా పునరుద్ధరించాలని మునిపంపుల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 13:** రామన్నపేటను నియోజకవర్గం గా పునరుద్ధరించాలని మునిపంపుల గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక పాలకవర్గం సమావేశంలో తీర్మానం చేసి అనంతరం గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ రామన్నపేట పాత తాలూకా కేంద్రంగా, మునిసిపాలిటీగా ఉండి అనంతరం 1952 నుండి 2009 వరకు నియోజకవర్గంగా వెలుగొంది అనంతరం రద్దు అయి నకిరేకల్ నియోజకవర్గంలో కలిసి అభివృద్ధికి నోచుకోకుండా ఉందని గతంలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక పోషించి మంత్రులుగా ప్రాతినిధ్య వహించిన నియోజకవర్గం స్వరూపం కోల్పోయిందని ప్రస్తుత నియోజకవర్గాల పునర్విభజనలో రద్దు అయిన రామన్నపేటను పునరుద్ధరించాలని నియోజకవర్గ ఏర్పాటుకు అవసరమైన కార్యాలయాలు మొత్తం ప్రస్తుతం రామన్నపేటలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. నియోజకవర్గ ఏర్పాటలో జరిగే పోరాటంలో గ్రామ ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపై ముందుకు వచ్చి కదులుతారని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్,వార్డు సభ్యులు యాదాసు మంగమ్మ, యాదాసు లక్ష్మణ్ కుమార్,మేకల రాములు,కూనూరు లక్ష్మమ్మ, గంటపాక శ్రీను,బూడిద నర్మద,నీల రజిత,మేకల జలంధర్,కట్ట అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 13:** మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా స్థానికంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న రాజా యూత్ అసోసియేషన్ సమాజ సేవలో ముందంజలో నిలుస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అసోసియేషన్ సభ్యులు సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో సహాయం అందిస్తున్నారు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలు, వృద్ధులకు రేషన్ మరియు కిరాణా సరుకులు తెచ్చుకునేందుకు ప్రత్యేక ట్రాన్స్పోర్టేషన్ సదుపాయం కల్పించడం విశేషం. అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సహాయం అందిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు. ఇస్లావత్ రవీందర్ అకాల మరణం అనంతరం వారి కుటుంబానికి రాజా యూత్ అసోసియేషన్ భరోసాగా నిలిచి సుమారు రూ.50,000 ఆర్థిక సహాయం అందించింది. అలాగే వారి 18 నెలల చిన్నారి భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ.25,000 ఫిక్స్ డిపాజిట్ చేయించడం అభినందనీయమైన చర్యగా నిలిచింది.ఇక బాధవత్ చరణ్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సందర్భంలో, వారి కుటుంబానికి అండగా నిలిచి హాస్పిటల్ ఖర్చులను భరించడం ద్వారా అసోసియేషన్ మానవతా విలువలను చాటింది.ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా మూడు సంవత్సరాలుగా నిలిచిపోయిన హనుమాన్ దేవాలయ పూజలను పునఃప్రారంభించి, ప్రతి మంగళవారం మరియు శనివారం పూజలు







నిర్వహించేలా చర్యలు తీసుకుంది. పూజారి నియామకం ద్వారా ఆలయ సేవలను నిరంతరం కొనసాగిస్తోంది.గ్రామం/తండాలో ఐక్యత పెంపొందించడం, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, సమాజంలో బాధ్యతాయుత భావన పెంచడం వంటి కార్యక్రమాలను కూడా అసోసియేషన్ విజయవంతంగా నిర్వహిస్తోంది మరణించిన కుటుంబాలకు పరామర్శ, అవసరమైన చోట సహాయం, మార్గదర్శకత్వం అందించడం వంటి మానవతా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతు న్నాయి. అదేవిధంగా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చట్టపరమైన విషయాల్లో సభ్యులకు సూచనలు అందిస్తున్నారు ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ,"మన తండాలో ఉన్న మేధావులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు సమాజ అభివృద్ధి కోసం ముందుకు రావాలి. గవర్నమెంట్‌కు చెల్లించే పన్నుల్లో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగిస్తే తండా అభివృద్ధికి దోహదం అవుతుంది. ప్రతి ఒక్కరు తమ పుట్టిన నెలలో అయినా కొంత మొత్తాన్ని సమాజ సేవకు కేటాయించాలి" అని సూచించారు. అసోసియేషన్ కార్యకలాపాల్లో 100 శాతం పారదర్శకత పాటిస్తామని, ప్రతి రూపాయికి పూర్తి లెక్క ఉంటుందని వారు హామీ ఇచ్చారు. "సేవే మా లక్ష్యం సమాజమే మా బలం" అనే నినాదంతో రాజా యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. అన్నారు తేజవత్ సురేందర్ చీఫ్ అడ్వైసర్ బానోత్ కృష్ణ చీఫ్ అడ్వైసర్ తేజవత్ జిత్తు యూత్ ప్రెసిడెంట్ బానోత్ వరుణ్ వైస్ ప్రెసిడెంట్ బానోత్ విష్ణు యూత్ కోఆర్డినేటర్ బానోత్ జితేంద్ర ప్రసాద్ జనరల్ సెక్రటరీ ఇస్లావత్ వీరేందర్ జాయింట్ సెక్రటరీ నవీన్ ఆర్గనైజింగ్ సెక్రటరీరమేష్ ఇస్లావత్ ట్రెజరర్అడ్వైజర్స్ అజ్మీరా కృష్ణ, తేజవత్ నందు ఇతరులు ఇస్లావత్ నరేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ బానోత్ మనోహర్, బాధవత్ నరేష్ కల్చరల్ ఇంచార్జ్

# నిస్వార్ధానికి నిజాయితీకి మారుపేరు, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల మన్ననలను పొందిన సిపిఐ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి..

**● సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ...**

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 13:** రామన్నపేట కు 1985 నుండి 1999 వరకు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది తన భేదం లేకుండా, నిస్వార్ధంగా ప్రతి పార్టీ కార్యకర్తకు, తన దగ్గరికి వచ్చిన ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసిన వ్యక్తి సిపిఐ మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి అని, రైతు సంఘానికి అమూల్యమైన సేవలు అందించిన మాజీ రాష్ట్ర నాయకులు గుర్రం యాదగిరి రెడ్డి, నిస్వార్ధంగా సేవ చేసినందుకుగాను మూడుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందారని, ప్రజాస్వామ్యంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీకి నిలువుటద్దంలా ప్రజలకు సేవ చేశారని అది కమ్యూనిస్టుల కున్న చిత్తశుద్ధి, నిబద్ధత అని, ఆయన జీవితం నేటి యువతకు , రాజకీయాలకు ఆదర్శమని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ అన్నారు. ... అప్పుడు కొన్ని రాజకీయ కారణాలవల్ల రామన్నపేట నియోజకవర్గాన్ని నాలుగు పాయలు చేసి విడదీశారని, నేడు మనకు పునర్విభజనలో భాగంగా రామన్నపేట ను తిరిగి నియోజకవర్గంగా సాధించుకునే అవకాశం ఉన్నందున అందరం కలిసికట్టుగా పోరాడి నియోజకవర్గాన్ని తిరిగి సాగించుకుందామని, రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి కమిటీ లో సిపిఐ భాగస్వామ్యం అయ్యి ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని, కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, టిడిపి, డి.ఎస్.పి, బీఎస్పీ, టీజేఎస్ అన్ని పార్టీల వారు నియోజకవర్గ సాధన సమితిలో భాగమై పోరాడుతున్నారని, మండలంలోని అన్ని వర్గాల వారు మమేకమై ఎలాంటి అర మరకలు లేకుండా అందరి ఆలోచనలతో, మొదట నియోజకవర్గాన్ని సాధించుకుందామని, మన మండల అభివృద్ధే మొదటి ధ్యేయం గా ముందుకు సాగుదామని, నియోజకవర్గ సాధనే మన అంతిమ లక్ష్య మని ఆయన తెలియజేశారు.



# ఇంటర్మీడియట్ ఫలితాలలో కృష్ణవేణి జూనియర్ కాలేజి ప్రభంజనం

**● 995 మార్కులతో ఎంపిసి స్టేట్ ర్యాంక్,994 మార్కులతో బైపిసి స్టేట్ ర్యాంక్ ● అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** మార్చి-2026 ఇంటర్మీడియట్ ఫలితాలలో కృష్ణవేణి జూనియర్ కాలేజి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని హన్మకొండ కృష్ణవేణి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ తోట రామకృష్ణ ప్రసాద్ తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎంపీసీ సెకండ్ ఇయర్ లో 995 స్టేట్ ర్యాంక్,బైపీసీ సెకండ్ ఇయర్ లో 994 స్టేట్ ర్యాంక్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో 468 స్టేట్ బ్యాంక్ బైపిసి ఫస్టియర్ లో 437 స్టేట్ ర్యాంక్ లు సాధించారని తెలిపారు ఇంతటి ఘన విజయాన్ని సాధించినందుకు అధ్యాపక బృందానికి తల్లిదండ్రులకు పిల్లలకు ధన్యవాదాలు తెలిపారు.గ్రామీణ పేద విద్యార్థుల కోసం మంచి అకాడమిక్ ప్రోగ్రాం తో పాటు 24 గంటలు అధ్యాపక బృందం అందుబాటులో ఉంటూ పిల్లలను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా విద్య బోధన ఉంటుందని తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం విడుదల చేసిన మార్చి-2026 ఇంటర్మీడియట్ ఫలితాలలో కృష్ణవేణి జూనియర్ కాలేజి విద్యార్థులు అత్యధికంగా ప్రథమ ఫలితాలు సాధించారని,ఇలాంటి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.మొదటి నుండి జేఇఇ మేయిన్స్,అడ్వాన్స్,నీట్,ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను అందించడం జరుగుతుందని తెలియజేశారు.గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడిమిక్ ప్రోగ్రామింగ్,ప్రణాళికల ద్వారా అద్భుతమైన అణిముత్యాలుగా తయారుచేసి ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయిలోనే అత్యధికమైన ప్రథమ ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. రెండవ సంవత్సరం ఎంపీసీలో కే.కావ్య కళ 995 మార్కులు, ఎన్ చందన 995 మార్కులు, బైపీసీ రెండవ సంవత్సరంలో జి ప్రహర్ష 994 మార్కులు, ఎంపీసీ మొదటి సంవత్సరంలో బి ఉదయ్ కిరణ్ 468 మార్కులు, సిహెచ్ భావన 468 మార్కులు, యు ప్రణవి 468 మార్కులు, మొదటి సంవత్సరం బైపిసి లో సిహెచ్ ప్రశాంత్ 437 మార్కులు, ఎల్ లోకేష్ 437 మార్కులు, మొదటి సంవత్సరం ఎంఈసి లో ఆర్ దీపికా శరణ్య 496 మార్కులు, మొదటి సంవత్సరం సిఈసి లో ఈ గీతిక 489 మార్కులు సాధించారు. అనంతరం స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ,యోగా,మోటివేషన్ తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చి దిద్దడం జరుగుతుందని,ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోట రామకృష్ణ ప్రసాద్,అధ్యాపక బృందం,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## పుట్టపాక లక్ష్మి పార్థివదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



తొలిఅక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13: వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన పుట్టపాక యాదగిరి మాతృమూర్తి పుట్టపాక లక్ష్మి అనారోగ్యం తో మరణించగా వారి పార్థివదేహానికిపూల మాల వేసి శ్రద్ధాంజలిఘటించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజెటి బిక్షపతి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు నర్సింహా రెడ్డి, గరికపాటి కృష్ణ రావు, మూసినా శ్రీనివాస్, బాల్నే ప్రశాంత్ దుగ్గి వెంకట్ రెడ్డి రావుల భాస్కర్ రెడ్డి తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్, పెరలా ఉపేందర్ తదితరులు పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పెండ్యాల హరిప్రసాద్‌ని సన్మానించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్



తొలిఅక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నికైన పెండ్యాల హరిప్రసాద్ ని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగం శ్రావణి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు, వార్డు సభ్యులు ముద్రబోయిన శ్రీకాంత్,మేర్గు విజయ్, దేవనబోయిన విజేందర్, చల్లా విష్ణు రెడ్డి, మోటం మౌనిక కృష్ణంరాజు, మహ్మద్ అమీర్, భూక్యా రవి కుమార్ యాట శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యడ రాహుల్‌ను అభినందించి, సన్మానించిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ ఎస్సై మహేందర్ రెడ్డి



తొలిఅక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13: వరంగల్ జిల్లా నెక్కొండ వాస్తవ్యులు కొయ్యడి శ్రీనివాస్ సునీత గౌడ్ ల కుమారుడు రాహుల్ గౌడ్, ఇంటర్మీడియట్ రాష్ట్ర ద్వితీయ స్థానంలో ర్యాంకు సాధించగా (995) వారికి గ్రామ సభలో సన్మానించి అభినందించిన సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ,&ఎస్సై మహేందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ హరీష్ రెడ్డి ,ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్,ఈ సందర్భంగా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ నేటి యువత రాహుల్ ను ఆదర్శంగా తీసుకోవాలని రాహుల్ ఉన్నత శిఖరాలకు చేరాలని ఉత్తమ చదవులు చదవాలని తల్లిదండ్రుల పేరు ఊరు పేరు నిలబెట్టాలని నేటి యువత డ్రగ్స్ బారిన పడకుండా చదువుకోవాలని, ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేర్గు విజయ్, రామరపు శిరీష,మోటశీ మౌనిక,యాట శ్రావణి, ముద్రబోయిన శ్రీకాంత్, దేవనబోయిన విజేందర్, చల్లా విష్ణు రెడ్డి,మహమ్మద్ అమీర్,భూక్యా రవికుమార్, కందిక ఉమా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి బిక్షపతి, డాక్టర్ సాంబయ్య ఈదురు ప్రభాకర్ మెట్టు నరసింహారెడ్డి గరికపాటి కృష్ణారావు భాస్కర్, కదుర్ సాంబయ్య గ్రామస్తులు,ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి ఎగ్జామ్స్



తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 13: రామన్నపేట మండల వ్యాప్తంగా పదవ తరగతి ఎగ్జామ్స్ ప్రశాంతంగా పూర్తి అయినాయి. విద్యార్థులు తమ యొక్క పదవ తరగతి జీవితాన్ని నేటితో ముగిసిన కారణంగా వారి యొక్క స్నేహితుల అడ్రస్సులను. జీవితంలో మొట్టమొదటి బోర్డు ఎగ్జామ్స్ కావున విద్యార్థులు ఆనందంగా ఎగ్జామ్ రాసినారు. వారి వారి స్కూళ్లకు వెళ్లి వారి గురువులకు వారి తల్లిదండ్రులకు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపినారు. చివరిగా ఒకరిని ఒకరు చివరి చూపు చూసుకుంటూ కాసింత ఆనందం కాసింత దుఃఖంతో మిత్రమా మళ్లీ ఎప్పుడు కలుద్దాం మన యొక్క స్కూల్ యొక్క జీవితం నేటితో ముగిసినది. భవిష్యత్తులో ప్రతి ఒక్కరు ఉన్నతమైన చదువులు చదువుకుంటూ ఒకరికి ఒకరు చేదోడువాదోడుగా ఉందామని ప్రతిజ్ఞ పూనుకొని మిత్రమా ఇక సెలవు అని వారి వారి ఇండ్లకు బాధతో చేరుకోవడం కోస మెరుపు...

## ఆహ్వాన పత్రిక అందజేత

తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 13:ఆరెగూడెం గ్రామం నందు 20/04/2026 నాడు శ్రీ సీతారామచంద్రస్వామి సహిత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ శుభహ్వానము కార్యక్రమానికి తెలంగాణ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ని వారి స్వగృహం వెళ్లి వారిని ఆహ్వానించిన ఆరెగూడెం సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ వారి మిత్రబృందం.



## అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్నింగ్ వాకర్స్ 3కే, 5కే రన్స్



తొలి అక్షరం/వలిగొండ, ఏప్రిల్, 13: ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల, పిలుపుమేరకు వలిగొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి పరుగుల పందెం 3k 5k, నిర్వహించడం జరుగుతుంది కావున, ఉత్సాహవంతులు, క్రీడా పోటిదారులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని, మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది, పబ్బు స్వామి, స్వామి రాజు చండీదాస్ ఎక్కల దేవి మల్లేశం , బచ్చు శ్రీనివాస్, సత్యం, కట్ట శేఖర్, సిఐ దుబ్బ కిషన్, దంతూరి నరసింహ తదితరులు పిలుపునిచ్చారు,.

## శుక్రవారం రోజున రామన్నపేట తైబజార్ వేలంపాట

● సైదిరెడ్డి పంచాయతీ సెక్రెటరీ రామన్నపేట



తొలి అక్షరం/రామన్నపేట మార్చి 13: రామన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలు కాలంగా తైబజార్ ని నిర్లక్ష్యం చేయడం జరిగింది ..తద్వారా గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయం గండిపడిన విషయం తమ అందరికీ విదితమే, ఇట్టి విషయాన్ని పరిశీలించిన గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలు వెతకడం లో భాగంగా తైబజారు ను పునరుద్ధించాలని నిర్ణయం తీసుకోన్నది, ఈ విషయమై పై అధికారులకు తెలియజేసి వారి నుంచి ఆమోదం పొందిన తర్వాత తైబజరు ను వేలంపాట వేయుటకు తేదీ 17/04/2026 ఉదయం 11 గంటలకు నిర్ణయించడం జరిగింది... కావున పెద్దలు గ్రామ శ్రేయోభిలాషులందరూ కూడా ఇట్టి విషయంలో సహకరించి, తమ యొక్క మద్దతును గ్రామ అభివృద్ధికై ప్రకటించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం





తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 13: రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:– పేదల స్వప్నమైన సొంతింటి కలను నెరవేర్చడమే మన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.– ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు ని మంజూరు చేయటానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు– గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.– కొత్త ఇళ్లలో ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబాలు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.– ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు మహిళా సంఘాల సభ్యులుగ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత చర్యలు

● చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ -శ్రీనివాస్



తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13:వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందరి తండ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ శ్రీమతి కునుసోతు మంగమ్మ – శ్రీను అధ్యక్షతన ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత గురించి, గ్రామసభ లో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మంగమ్మ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు మైనర్ పిల్లలకి బండి డ్రైవ్ చేయడానికి ఇవ్వద్దు అని అదేవిధంగా రోడ్లకు ఇరు ప్రక్కల మొక్కజొన్నలు ఆరబోయకూడదు అని సూచించడం జరిగింది. ఇందులో భాగంగా చెరువు ముందరి తండా గ్రామ ఉపసర్పంచ్ మూడు మంగమ్మ– రాజేందర్ వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13: వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ నాయకులు బండి చిన్ని –సునీత ల కుమార్తె అనిత –హరీష్ ల రీసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మేరాబోయిన రమేష్ లైశెట్టి వినయ్ బాల్నే ప్రశాంత్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు జంటల నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబ్ నాయక్ తండా గ్రామ సర్పంచ్ బానోతు మంజుల– మీటు నాయక్.





తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13: వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని మహబూబ్ నాయక్ తండ గ్రామపంచాయతీ లో భుక్య సుమన్– సంతోష ల, పిట్టకాల బోర్డు తండ లో గుగులోతు కరుణాకర్– సమంత వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబ్ నాయక్ తండా సర్పంచ్ బానోతు మంజుల– మీటు నాయక్ , ఉప సర్పంచ్ బట్టు సురేష్,మాజీ సర్పంచ్ మాలోతు పూర్ణ, మాజీ ఉపసర్పంచ్ మాలోత్ హరిలాల్, రెడ్లవాడ మాజీ సర్పంచ్ అన్నంనేని సంతోష్ కుమార్, భుక్య సురేష్ కారోబర్, భూక్య నరేష్, మాలోతు దేవేందర్ నాయక్ జాదవ్ , మలి శంకర్,గాధర్,లాయర్ మాలోత్ వెంకన్న, రాజశేఖర్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యతో సమాజానికి వెలుగులు నింపాలి

### రీజొనన్స్ కాలేజ్ టాపర్ ప్యాట మాధుర్యకు ఘన సన్మానం

### బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 13: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో షాద్‌నగర్ పట్టణానికి చెందిన విద్యార్థిని ప్యాట మాధుర్య అద్భుత ప్రతిభ కనబరిచింది. ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి రీజొనన్స్ కాలేజ్ టాపర్‌గా నిలిచి తన ప్రతిభను చాటుకుంది. కష్టపడి చదివితే విజయం ఖాయం అనే విషయాన్ని మాధుర్య మరోసారి నిరూపించింది. మాధుర్య సాధించిన ఈ విజయంతో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆమె విజయం షాద్‌నగర్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి కనబరిచిన మాధుర్య, క్రమశిక్షణతో చదువుతూ ఈ స్థాయికి చేరుకోవడం విశేషం. ఈ సందర్భంగా బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను మాధుర్యను అభినందించి ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ...విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే తప్పకుండా విజయాన్ని సాధించగలరు. మీ విద్య కేవలం వ్యక్తిగత ప్రగతికే కాకుండా సమాజ శ్రేయస్సుకు కూడా ఉపయోగపడాలి. పై చదువుల్లో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మాధుర్య విజయాన్ని ఆదర్శంగా తీసుకుని మరింత మంది విద్యార్థులు కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానికులు అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు తమ ప్రోత్సాహం ఎల్లవేళల ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

## కార్యదర్శి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అలంకానిపేట గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా -శ్రావణ్ గౌడ్





**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామానికి నూతనంగా విచ్చేసిన కార్యదర్శి సురేష్ కి శాలువాతో సత్కారించిన గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా -శ్రావణ్ గౌడ్,ఉపసర్పంచ్ మాదాసు వెంకన్న, వార్డు సభ్యులు చీకటి వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, సీనియర్ నాయకులు ఎడ్ల లచ్చిబాబు, మాదాసు సారంగం, నీలం రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధువరులను ఆశీర్వదించిన నెక్కొండ రిటైర్డ్ కరెంట్ ఏఈ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చల్లా రగోత్తం రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ నాయకులు బండి చిన్ని -సునీత ల కుమార్తె అనిత -హరీష్ ల రీసెప్షన్ వేడుకకి హాజరై నూతనవధు వరులను ఆశీర్వదించిన రిటైర్డ్ కరెంట్ ఏ ఈ నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా రగోత్తం రెడ్డి, నేతుల సారంగం, బొమ్మేరబోయిన రమేష్, బాల్నే ప్రశాంత్, పాల్గొన్నారు.

## అవతాపురం నూతన పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



**తొలి అక్షరం/పెద్ద వంగర ఏప్రిల్ 13:** అవతాపురం గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన బుర్రి శ్రీనివాస్ గారిని సోమవారం గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు మరియు వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామ సమగ్ర అభివృద్ధికి అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని కోరారు. పారదర్శకమైన పాలనతో అవతాపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కార్యదర్శి చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబర్ బొమ్మరబోయిన రవళి రవి యాదవ్, 7వ వార్డు మెంబర్ మహమ్మద్ గౌస్ బేగం, 10వ వార్డు మెంబర్ చిలుక పూలమ్మ, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గద్దల స్వామి, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమాచారి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్‌లు, కుర్చీల అందజేత

**తొలి అక్షరం/కురవి ఏప్రిల్13:** మండలంలోని ఎలుక చెట్ల తండా గ్రామపంచాయతీలో "పోషణ పక్షం" కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని మేఘ్య తండా, మంచ తండా,భద్రూ తండ లలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్ లు,కుర్చీలను సోమవారం రోజున సర్పంచ్ మాలోత్ రమేష్ నాయక్ అందించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు కుర్చీలు,బాలింతలు కూర్చోవడానికి కుర్చీలు,ప్రతి అంగన్వాడీ కేంద్రానికి ఒక ఫ్యాన్ గ్రామ పంచాయతీ తరపున అందించడం జరిగింది. సిడిపిఓ లక్ష్మీ,సూపర్ వైజర్ అనిత, వార్డు సభ్యులు నరేష్,కిషన్,శంకర్, కార్యదర్శి సురేష్, అంగన్వాడీ టీచర్‌లు,ఆయాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చే సదుద్దేశంతో పనికరలో చలివేంద్రం ప్రారంభం

● పనికర సర్పంచ్ కోల లక్ష్మణ్




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పనికర గ్రామంలో వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చే ఉద్దేశంతో పనికర గ్రామ బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రాన్ని సర్పంచ్ కోల లక్ష్మణ్ ప్రారంభించారు. ప్రయాణికులు, కూలీలు, సాధారణ ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ "ఎండాకాలంలో ప్రతి ఒక్కరికీ తాగునీరు అందుబాటులో ఉండటం అత్యవసరం. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రజలకు కొంత ఉపశమనం కలుగుతుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, కొత్త రవీందర్ రెడ్డి, బండారు నిర్మల, ఫైండ్ల రాములు, మెండే అనిత, సింగం రాజు, బండారు ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. **ఇతర గ్రామాలకు ఆదర్శం**వేసవి కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజ పట్ల బాధ్యతను తెలియజేస్తుంది. ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో కూడా ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. పనికరలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## గర్భస్థ పిండ, లింగ నిర్ధారణ, చేస్తున్న పార్ధు హాస్పిటల్ సీజ్

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్





**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 13:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి, సాంబశివరావు ఆదేశాల అనుసారంగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా ఆకస్మిక తనిఖీ చేసి డాక్టర్ ఉపేందర్ హాస్పిటల్ నెక్కొండ ను సీజ్ చేయడం జరిగినది. గత కొన్ని నెలల నుండి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న హాస్పిటల్లో ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు సేవలు అందిస్తున్నరు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అనుమతి లేకుండానే సేవలందిస్తూ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయిస్తున్న క్రమంలో గతంలో ఎఫ్ఐఆర్ పిఎస్ నెక్కొండలో నమోదు చేయడం జరిగినది. ఈమధ్య లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ముఠా వ్యక్తులను పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్న క్రమంలో పున్నేలు గ్రామము అయినవోలు మండలంలోని తల్లి బిడ్డల మరణానికి గర్భస్థ లింగ నిర్ధారణ చేయిస్తున్నారని, పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా పిఎస్ అయినవోలు ఎఫ్ఐఆర్ చేయడం జరిగినది. డాక్టర్ ప్రకాష్ డిప్యూటీ ఎంహెచ్ఓ నర్సంపేట మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం పి సి పి ఎన్ డి ఆక్ట్ ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ద్వారా అనుమతి తీసుకుని మాత్రమే క్లినికులు గాని, ఆసుపత్రులు గాని, ల్యాబ్స్ నిర్వహించాలని తెలిపినారు. వీటికి వ్యతిరేకంగా ఎవరు వైద్య సేవలు అందించిన అట్టి వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారికి డాక్టర్ విజయ్ కుమార్, స్థానిక వైద్యాధికారిని డాక్టర్ రహేలా తస్వీర్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎస్ఓ విజయలక్ష్మి ,పీఎస్ నెక్కొండ నుండి పాల్గొన్న కానిస్టేబుల్ రమేష్, హోమ్ గార్డ్ సురేందర్, వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ కేడర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభం

● మహిళల ఆత్మనిర్భరతకు బీసీ సేన పిలుపు

● హాజరైన బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 13:** కొందుర్గు మండలంలో జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. మండల అధ్యక్షురాలు అనిత గౌడ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను ఆమెను సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకొని సమాజంలో ప్రత్యేక గుర్తింపు సాధించాలన్నారు. ప్రతి మహిళ కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా మార్గదర్శిగా నిలవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బీసీ సేన తరపున మహిళలకు ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ జయ శ్రీకాంత్, కోర్ కమిటీ సభ్యుడు బాలరాజ్, షాద్‌నగర్ అధ్యక్షురాలు కే. సరస్వతి, ఉపాధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



కందుల హనుమంతు ప్రధాన కార్యదర్శిగా



మేడి ముకుందం అధ్యక్షులుగా

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 13:** రామన్నపేట మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈనెల 11 తారీఖున. శనివారం రోజున కామ్రేడ్ చర్కక జగన్నాథం కాచం కృష్ణమూర్తి గారి కార్యాలయంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎండి జహంగీర్ ఆదేశాల మేరకు మునిపంపుల గ్రామానికి చెందిన మేడిముకుందం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన కందుల హనుమంతు ను ఉపాధ్యక్షులుగా నాగటి లక్ష్మణ్ శానకొండ .వెంకటేశం. వేముల సైదులు.సహాయ కార్యదర్శిగా కొమ్ము అంజయ్య అవన గంటి నాగేశ్ ఉంద్రాతి నరసింహ.బొడిగె రజిత కమిటీ సభ్యులుగా పిట్టల పద్మ వలమల్ల నరసింహ ఎడ్ల ధనమ్మ బుర్ర సత్తమ్మ దండిగా నరసింహ బలుగూరి అంజయ్య నుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండమడుగు నరసింహ బొల్లు యాదగిరి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు రాములమ్మ సిరిపాంగి స్వామి తదితరులు పాల్గొన్నారు

## పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

● అజ్మీరా తండా గ్రామ పంచాయతీలో సీసీ రోడ్లు పనులు ప్రారంభం



**తొలి అక్షరం/నర్సింహుల పేట ఏప్రిల్ 13:** ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉంటాయని.. ఆతర్వాత ప్రజల సంక్షేమం, అభివృద్ధి మాత్రమే తమ ప్రభుత్వ లక్ష్యమని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ స్పష్టంచేశారు. ఈక్రమంలో రాజకీయాలకు తావు లేకుండా పథకాలు అమలుచేస్తున్నామని తెలిపారు. సోమవారం అజ్మీరా తండా గ్రామ పంచాయతీ లో బుడ్డ తండాలో 5లక్షల రూపాయలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో సర్పంచ్ సేవ్య నాయక్ అధ్యక్షతన అభివృద్ధి పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్‌కార్డులు, పేదలకు సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుండగా, గత ప్రభుత్వం విస్మరించినా తాము రాగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేయగా, త్వరలోనే రెండో విడత మంజూరు ఉంటుందని తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం ప్రతీ పేద వ్యక్తికి భరోసా, భద్రత కల్పిస్తోందని తెలిపారు. పేదల కోసం పథకాలు అమలుచేస్తూనే ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. అంగన్‌వాడీ సేవలు మెరుగుపడేలా టీచర్లకు సెల్‌ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షులు మెగ్య నాయక్ ఉప సర్పంచ్ సురేష్ వార్డు సభ్యులు తండా పెద్దలు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు

## ఇది బొమ్మ కాదు.. నిలువెత్తు రూపం.. అంబేద్కర్



రాజ్యాంగ సూర్యుడు అజ్ఞానపు చీకట్లను చీల్చిన సూర్యుడు!అణగారిన వర్గాల ఆశాజ్యోతి!కులం లేని సమాజం కోసం,కలం పట్టిన మేధావి!వందనం బాబాసాహెబ్...నీ రాజ్యాంగమే మాకు ఆయుధం!న యోధుడా నీకు వందనం..!పుస్తకమే ప్రాణంగా, విద్యే ఆయుధంగా,సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన యోధుడు!చదువుకో... సమున్నతంగా ఎదగమని,ఐకమత్యంగా నిలబడమని చెప్పిన మహనీయుడు!సమతా స్వరూపుడు.మానవత్వానికి నిలువెత్తు రూపం,సమానత్వానికి బాటలు వేసిన శిల్పి!దళితుల గుండెల్లో కొలువైన దేవుడు,భారతదేశానికి దిశానిర్దేశం చేసిన బారిస్టర్!అంబేద్కరుడి అడుగుజాడల్లో నడుద్దాం!ఆకాశమంత వ్యక్తిత్వం నీది,అణగారిన వర్గాల ఆశాజ్యోతి నీవు!కులమతాల గోడలను బద్దలుకొట్టి,సమానత్వపు వెలుగును పంచిన మేధావి!పుస్తకమే ఆయుధంగా, జ్ఞానమే శ్వాసగా,అంటరానితనంపై పోరాడిన యోధుడు!రాజ్యాంగ నిర్మాతగా హక్కులనిచ్చి,ప్రజాస్వామ్యానికి ప్రాణం పోశాడు!భీమన్న బాటలో నడుద్దాం,చైతన్యపు జ్యోతిని వెలిగిద్దాం!సమసమాజ స్థాపనకై,అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాంఅంబేద్కర్ జయంతి మరియు ప్రపంచ్ఞన దినోత్సవం శుభాకాంక్షలునాగెల్లి మురళి గాయకుడు ఇనుగుర్తి ( యంఏ జానపదం )సురవరం ప్రతాపరెడ్డి తెలుగువిశ్వవిద్యాలయం

# విరజిమ్ముతున్న వెలుగులు.... సంతోషంలో గ్రామస్తులు

**విశ్వనాథ్ పూర్, ఉత్తరాసిపల్లి గ్రామాల్లో హైమాస్ట్ వెలుగులు**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు**

**ప్రారంభించిన కొందుర్గు మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు**

**ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విశ్వనాథ్ పూర్, ఉత్తరాస్ పల్లి గ్రామస్తులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 13:** తమ గ్రామాల్లో హైమాస్ట్ లైట్లు వెలుగులు విరజిమ్ముతుండడంతో ఆ గ్రామ ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. కొందుర్గు మండలంలోని విశ్వనాథపుర్, ఉత్తరాస్ పల్లి గ్రామాలలో ప్రజల కోరిక మేరకు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో గ్రామ కూడళ్ళలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయించారు. నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైట్లను రెండు గ్రామాలలో కొందుర్గు మండల బీఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల ప్రజల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా ప్రజల ఆకాంక్షల మరియు కోరికల మేరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించడం చాలా గొప్ప విషయమని, హైమాస్ట్ లైట్లతో రెండు గ్రామాలలో విద్యుత్ కాంతులు విరజిల్లుతూ, పున్నమి వెన్నెలను తలపిస్తున్నాయని కోరిన వెంటనే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండల సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రాజ రామేశ్వర్ రెడ్డి, దర్గ రాంచంద్రయ్య, రెడ్డి నర్సిములు, రవి గౌడ్, వెంకట్ రెడ్డి, చెన్నా రెడ్డి, కృష్ణ, బోయిని యాదయ్య, కొణింటి రాజు, ప్రస్తుతవిశ్వనాధ్ పూర్ గ్రామ సర్పంచ్ సుండు శ్రీలత రాములు, ఉమ్మెంతాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, మహాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, చిల్కమర్రి సర్పంచ్ శ్వేత శివకుమార్ రెడ్డి, ఉత్తరాస్ పల్లి సర్పంచ్ గీతా నందు, మాజీ ఉప సర్పంచ్ లు నర్సిములు గౌడ్, రవీందర్ రెడ్డి, శైలు, వాజిద్, మండల మాజీ సర్పంచ్ లు శ్రీధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రాజ రామేశ్వర్ రెడ్డి, గోపాల్ నాయక్, గుర్ల రాంచంద్రయ్య, గ్రామ కమిటి అధ్యక్షులు భైరంపల్లి యాదయ్య, యాదయ్య, బాగాళ్ల రాములు, హాలీం భాయ్(డిప్యూటీ సర్పంచ్), పార్టీ యువ నాయకులు భైరంపల్లి శ్రీకాంత్, గుర్ల గణేష్, సుదర్శన్, నాగేష్, చంద్రయ్య, పెరుమాల్ రెడ్డి, నరేష్, ఆరిఫ్, మహేబూబ్,మైను,సాధక్వివిధగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 13వ ఆవిర్భావ దినోత్సవం




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 13:** షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్ ఎంఆర్సీ భవనంలో టీఎస్ యుటిఎఫ్ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కృష్ణయ్య సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫరూఖ్‌నగర్ మండల విద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల హక్కుల కోసం యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో బాధ్యతాయుతంగా పనిచేయడమే కాకుండా, సామాజిక స్పృహతో అనేక సామాజిక అంశాలపై పోరాడే గొప్ప చరిత్ర ఈ సంఘానికి ఉందని ఆయన తెలిపారు. సీనియర్ నాయకులు పి. వెంకట రమణ, బి.నర్సింలు మాట్లాడుతూ... సంఘంతో తమకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ వేడుకల్లో జిల్లా కార్యదర్శులు కె. వెంకటయ్య, జి. శివారెడ్డి, నాయిని నర్సిములు, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవమ్మ, బిజిలి సత్యం, షాబాద్ మండల అధ్యక్షులు పి. శేఖర్ గౌడ్, కేశంపేట్ మండల ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ,ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ స్టేట్ కౌన్సిలర్ ఎల్. బాలయ్య, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వలిగి కృష్ణ, ఎల్. రాములు, మహేష్, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఫలితాలు మీ వంతు.. ప్రగతి వెలుగులు నా వంతు..

**ప్రభుత్వ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులను సత్కరించిన**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఫలితాల శాతం మరింత**

**పెంచాలని అధ్యాపకులకు సూచన..**

**సమస్యలు ఉంటే తాను చూసుకుంటానని హామీ..**

**విద్యార్థుల భవిష్యత్తు కోసమే కళాశాల భవన నిర్మాణం: ఎమ్మెల్యే**

**విద్యార్థులను సత్కరించి స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 13:** ఫలితాల సంగతి విద్యార్థులు.. అధ్యాపకులు చూసుకోండి.. కళాశాల ప్రగతి నాకు వదిలేయండి.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేను దగ్గరుండి చూసుకుంటా.. నాకు కావలసినవి మంచి ఫలితాలు.. ప్రస్తుత ఫలితాల శాతం సరిపోదు.. మరింత పెంచండి.. సమస్యలు ఉంటే నాకు చెప్పండి.. అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనంలో ఇంటర్మీడియట్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల నిర్మాణం పూర్తయితే ఇక్కడ అవసరమైన సిబ్బందిని కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసి, సదుపాయాలు కల్పించి విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. అధ్యాపకులు ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఇలాంటి తరగతి గదిలోనే కూర్చొని అబ్దుల్ కలాం లాంటి వాళ్ళు ఉన్నత స్థాయికి ఎదిగారని, మీకు కూడా ఆ శక్తి, అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి చదువుకోవడానికి మీరు ఎలాంటి ఇబ్బందులు పడకూడదు అన్న ఉద్దేశంతోనే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశానని ఆయన గుర్తించారు. కళాశాల నిర్మాణం గురించి తనతో చెప్పినప్పుడు ఓ కోటి రూపాయలు మంజూరు చేసి మరమ్మత్తులు చేయించి మమ అంటే సరిపోయేదని, కానీ ఒక గ్రామీణ విద్యార్థిగా గ్రామీణ విద్యార్థుల సమస్యలు తెలుసుకో కాబట్టి వారికి పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని ఉద్దేశంతోనే ఈ కళాశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉండవని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పాత్రికేయులు సమస్యలు దృష్టికి తెలిసినప్పుడు వాటిని అర్థం చేసుకొని మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని హితువు పలికారు. విద్యార్థులను శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, ఎర్రోళ్ల అశోక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎలైట్ ఫ్యామిలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

**• పాల్గొన్న డాక్టర్ అనీషా బేగం గైనకాలజిస్ట్,డాక్టర్ అస్లం పర్వీజ్**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పదవ డివిజన్ లో జరిగింది.ఎలైట్ ఫ్యామిలీ క్లినిక్ జెపిఎన్ రోడ్ వరంగల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హనుమకొండ ఉజిలి బేస్ ప్రాంతంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఎలైట్ ఫ్యామిలీ క్లినిక్ జెపిఎన్ రోడ్ వరంగల్ కు చెందిన,డాక్టర్ అనీషా బేగం గైనకాలజిస్ట్ డాక్టర్ అస్లం పర్వీజ్ ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.డివిజన్లోని ప్రజలు పెద్ద ఎత్తున హెల్త్ క్యాంపుకు తరలివచ్చి హెల్త్ చెకప్ చేయించుకొని మందులు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా క్యాంప్ ఏర్పాటుచేసిన వరంగల్ ఉమ్మడి జిల్లా బి ఆర్ ఎస్ మైనారిటీ అధ్యక్షుడు నయుముద్దీన్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన రకరకాల రోగాలకు ఇబ్బందులకు తగిన టెస్టులు సూచనలు సలహాలను అందించారని,డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటేనే ఆ నియోజకవర్గం,నియోజకవర్ ప్రజలందరూ బాగుంటేనే రాష్ట్ర ప్రజలు రాష్ట్రం బాగుంటుందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి బస్తీ దావకానలు అందుబాటులో ఉంటాయని చెప్పినప్పటికీ వాటిలో సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆధ్వర్యంలో మేము హెల్త్ క్యాంపు పురుషులకు నిర్వహించడం జరిగింది.మహిళలకు కూడా ప్రత్యేకంగా నిర్వహించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న జుబేర్ బుక్ స్టాల్ అధినేత జుబేర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని డివిజన్ ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నాయుముద్దీన్ జుబేర్ తౌసిఫ్ ఫెరోజ్ ఉమెర్ తదితరులు పాల్గొన్నారు

# రక్షణ కవచం.. రోడ్డు భద్రత!



**రామన్నగూడెం గ్రామ సభలో కీలక నిర్ణయాలు**

**పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ల పై అవగాహన**


**మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు: పంచాయతీ కార్యదర్శి ప్రమీనా**

**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 13:** ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా నర్సింహులపేట పేట మండలంలోని రామన్నగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ రోడ్డు భద్రతపై అవగాహనకు వేదికైంది. గ్రామ అభివృద్ధి ప్రాధాన్య తలతో పాటు, ప్రజల ప్రాణ రక్షణే పరమావధిగా పలు కీలక తీర్మా నాలు చేశారు. పంచాయతీ కార్యదర్శి లి ప్రమీన పమ్మి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అవగాహన రాహిత్యంతో మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ముఖ్యంగా పంట కాలంలో రోడ్లకు ఇరువైపులా మొక్కజొన్న కంకులు లేదా ఇతర ధాన్యాలు ఆరబెట్టడం వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులు అటువంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఉప సర్పంచ్ లిఉమేష్లి మాట్లాడుతూ, ప్రజా పాలనలో భాగంగా ప్రజల సమస్యలను పరిష్కరి ంచడమే కాకుండా, ముందస్తు జాగ్రత్తల ద్వారా ప్రమాద రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు, మహబూబ్ ఖాన్ వార్డు సభ్యులు గుండగాని వెంకన్న,లాలమ్మ మాజీ సర్పంచ్లు బోడపట్ల నర్సయ్య, బేతమల్ల వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, మేక యాకుబ్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు మరియు కానిస్టేబుల్ తిరుమలేష్ గ్రామపంచాయతీ సిబ్బ ందులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డు భద్రతపై తమ మద్దతును తెలిపారు. భవిష్యత్తులో గ్రామంలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సభ ఏకగ్రీవంగా నిర్ణయించింది.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి కర్తవ్యం, ప్రతి కుటుంబానికి రక్షణ కవచం!

# ఇంటర్‌లో మెరిసిన బీసీ విద్యార్థులకు జాతీయ బీసీ సేన ఘన సన్మానం

**ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఐదుగురు విద్యార్థులకు బర్క కృష్ణ చేతుల మీదుగా సన్మానం**

**విద్యార్థుల విజయం మా ప్రగతి ఇంటర్ టాపర్లను అభినందించిన జాతీయ బీసీ సేన**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 13:** ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన బీసీ విద్యార్థులను జాతీయ బీసీ సేన ఆదివారం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, తమ ప్రాంతానికి కీర్తి తెచ్చిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి. విద్యారంగంలో బీసీల ప్రగతికి జాతీయ బీసీ సేన ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన మాధుర్య, భువనచంద్ర, రేవంత్, సమశ్రిత, శ్రీయాన్వికలను సన్మానించి, ప్రశంసా పత్రాలు అందించారు.కార్యక్రమంలో జాతీయ బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ, షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్యాట జయశ్రీకాంత్, కోర్ కమిటీ సభ్యులు చిన్న బాలరాజు, డిప్యూటీ సర్పంచ్ పేట శ్రీకాంత్, ఇస్నాతి గంగాధర్, దేశముల యాదయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల 'మనోవేదన'

● అగ్నిపరీక్షగా మారిన వృత్తి ● యుద్ధం ఎక్కడో.. ఒత్తిడి ఇక్కడ ● క్షేత్రస్థాయిలో తప్పని నిందలు ● సాంకేతిక మార్పులు...పెరిగిన తనిఖీలతో ఉక్కిరిబిక్కిరి ● వ్యవస్థకు మూలస్తంభాలైన ఏజెన్సీలకు ప్రభుత్వం అండగా నిలవాలి ● ఎల్పీజీ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు


**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్13:** ఒకప్పుడు సమాజంలో ఎంతో గౌరవం,గుర్తింపు ఉన్న 'గ్యాస్ ఏజెన్సీ' నేడు కత్తి మీద సాములా మారింది.దేశవ్యాప్తంగా కోట్లాది ఇళ్లకు నిత్యావసరమైన వంట గ్యాస్‌ను సరఫరా చేసే డిస్ట్రిబ్యూటర్లు ప్రస్తుతం తీవ్ర ఒత్తిడి అయోమయం మధ్య కొట్టుమిట్టాడుతున్నారు.ముఖ్యంగా ఇటీవల పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం,సరఫరా గొలుసులో అంతరాయాలు వెరసి..డిస్ట్రిబ్యూటర్లను వినియోగదారుల ఆగ్రహానికి బలి చేస్తున్నాయి. **విధానాలకు..వాస్తవాలకు పొంతన ఏది?:** ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసి)లు, పెట్రోలియం మంత్రిత్వ శాఖ తీసుకునే నిర్ణయాలు క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.గత నెలలో ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధనల ప్రకారం పీఎన్జీ సౌకర్యం ఉన్నవారు 90 రోజుల్లోగా ఎల్పీజీ కనెక్షన్లు వదులుకోవాలి.అలాగే నగరం, గ్రామీణ ప్రాంతాల్లో బుకింగ్ గ్యాప్ (25-45 రోజులు) విధించడం వల్ల వినియోగదారులు డిస్ట్రిబ్యూటర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. **నిందల భారమే ఎక్కువ:** సరఫరాలో ఏ చిన్న జాప్యం జరిగినా దానికి డిస్ట్రిబ్యూటర్లే బాధ్యులంటూ వినియోగదారులు దాడులకు,దూషణలకు దిగడం సర్వసాధారణంగా మారింది. **యాంత్రికమైన సంబంధాలు:** గతంలో కంపెనీ అధికారులు,డిస్ట్రిబ్యూటర్ల మధ్య ఉన్న 'కుటుంబ సభ్యుల' వంటి బంధం పోయి ప్రస్తుతం కేవలం 'ఆదేశాల అమలు' అన్నట్లుగా వాతావరణం మారింది. **సాంకేతికత - అదనపు భారం:** డిజిటలైజేషన్ (ఓటీపీ,డీఏసీ విధానం) పారదర్శకత కోసం తెచ్చినా, టెక్నాలజీపై పట్టులేని పాత డిస్ట్రిబ్యూటర్లకు,యుద్ధ వీరుల కుటుంబాలకు ఇది సవాలుగా మారింది.శిక్షణ లేకుండా వారిపై పనితీరు ఒత్తిడి పెంచడం వల్ల అనేక ఏజెన్సీల నిర్వాహకులు అనారోగ్యం పాలవుతున్నారు. దాదాపు 97 శాతం బుకింగ్లు ఆన్‌లైన్ ద్వారానే జరుగుతున్నప్పటికీ, సాంకేతిక లోపాలు తలెత్తినప్పుడు సమాధానం చెప్పలేక డిస్ట్రిబ్యూటర్లు సతమతమవుతున్నారు. **అన్యాయమైన తనిఖీలు:** ప్రస్తుతం నెలకొన్న కృత్రిమ కొరత భయం వల్ల వినియోగదారులు ఆందోళన చెందుతుండగా, ప్రభుత్వం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద తనిఖీలు ముమ్మరం చేసింది.దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో దాడులు నిర్వహిస్తూ డిస్ట్రిబ్యూటర్లపై ముందస్తు అనుమానాలు వ్యక్తం చేయడం వారిని నైతికంగా దెబ్బతీస్తోంది.బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిది..కానీ కేవలం మమ్మల్ని మాత్రమే లక్ష్యం చేసుకోవడం బాధాకరం అని ఓ డిస్ట్రిబ్యూటర్ ఆవేదన వ్యక్తం చేశారు. **ప్రభుత్వం ముందున్న కీలక సూచనలు: కన్సల్టేటివ్ మేనేజ్‌మెంట్:** విధానపరమైన నిర్ణయాలు తీసుకునే ముందు డిస్ట్రిబ్యూటర్ల సంఘాలతో చర్చించాలి. **ఏకీకృత వ్యవస్థ:** అన్ని ఆయిల్ కంపెనీలను ఒకే గొడుగు కిందకు తెచ్చి సమానత్వం పాటించాలి. **శిక్షణ-రక్షణ:** టెక్నాలజీపై పట్టుకోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.దాడుల నుండి డిస్ట్రిబ్యూటర్లకు రక్షణ కల్పించాలి. **మీడియా సహకారం:** అనవసర భయాందోళనలు సృష్టించే వార్తలను అడ్డుకోవడానికి బాధ్యతాయుత సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయాలి.కోవిడ్ సంక్షోభంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన డిస్ట్రిబ్యూటర్లు నేడు తమ మనుగడ కోసం పోరాడాల్సి వస్తోంది.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, ఎల్పీజీ పంపిణీ వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న డిస్ట్రిబ్యూటర్లను మానవీయ కోణంలో ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# The Vanishing Respect of the Gas Agency

● `Why Indiaµs LPG Distributors Are Reaching a Breaking Point
● `LPG National President Pingali Venkateswara Rao

**Tholi Aksharam/State Representative (p.saidulu),april13:** For decades, the local LPG distributor was a figure of prestige a reliable community pillar ensuring that the hearths of Indian kitchens kept burning.Today, that pillar is crumbling under the weight of mechanical policies, digital mandates, and a growing disconnect between high`level boardrooms and the dusty realities of last`mile delivery. Long`standing distributors, many with over 40 years of service, describe a profession that has transformed from a respected public service into a »»thankless job»» plagued by health issues like hypertension and diabetes. **The Ground`Reality Gap:** The core grievance lies in the widening chasm between policy and practicality. While Oil Marketing Companies (OMCs) and the Ministry of Petroleum and Natural Gas introduce measures to streamline operations such as the recent OTP based delivery system distributors argue these changes often ignore field`level constraints.We are the face of the company. When there is a logistics delay or a system failure, the consumer doesn»t blame the Ministry they blame us says a veteran distributor.Years of dedicated service are forgotten the moment a delivery is delayed by a day. **The Digital Burnout:** The push for computerization has brought its own set of hurdles. While many distributors have adapted to digital platforms, the frequency of sudden software changes is demoralizing, particularly for those from non`technical backgrounds. This is especially true for distributors appointed under special categories war widows,freedom fighters, and compassionate appointees. While the government»s intent to honor these individuals is noble, critics argue they are often thrown into a high`tech, high`pressure environment without the handholding or specialized training required to compete with corporate`style efficiency. **Contradictory Mandates:** Distributors also point to a confusing shift in sales philosophy. Years ago, they were pressured to boost consumption through promotional schemes. Today, they must enforce booking restrictions and discourage consumers from storing eItra cylinders.Yesterday we were told to sell moreÑ today we are told to restrict. EIplaining these flip`flops to a frustrated consumer is nearly impossible the distributors claim. **A Call for Manasa, Vacha, Karmena:** The working atmosphere, once described as warm and familial with company officers,has reportedly turned mechanical. Distributors feel they are now eIpected to function as mere cogs in a machine, with no room for independent judgment or the application of decades of eIperience. The community is now calling for a return to a more human`centric approach one involving Manasa, Vacha, and Karmena (thought, word, and deed). **The Charter of Demands:** In a formal appeal to the Government and OMCs,the distributor community has outlined a 9`point plan to save the ecosystem: **Consultative Policy:** No major decisions without speaking to distributor associations first. **Unified Umbrella:** Bringing all OMCs under a single LPG policy framework to reduce inconsistency. **Rational Inspections:** Ending the pre`determined scrutiny by multiple agencies during supply shortages. **Support for Special Categories:** Structured technical training for war widows and compassionate appointees. **Media Sensitivity:** Preventing panic`reporting that shows consumers carrying cylinders to showrooms a practice that is technically prohibited. From the frontlines of the COVID`19 pandemic to the massive rollout of the Ujjwala Yojana (PMUY),
distributors have been the backbone of Indiaµs ener gy security. As the industry moves towa rd a more automated future, the true pillars of the oil companies are asking for one thing: to be treated with the dignity and respect their decades of service deserve. It is time the appeal conclud es,that the system stands by its distributors.



## తెలుగుదేశం పార్టీ నాయకులను తీర్చిదిద్దే విశ్వవిద్యాలయం:


# మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

● కపటత్వం వద్దు...సహజత్వం అలవర్చుకోవాలి.. ● కుక్కకు నెయ్యి పడదు...జగన్ కు అభివృద్ధి నచ్చదు. ● గొల్లపూడిలో విజయవాడ రూరల్ మండల తెదేపా సమావేశం.

**తొలి అక్షరం/విజయవాడ:** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులను తీర్చిదిద్దే విశ్వవిద్యాలయం అని, తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడమే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో విజయవాడ రూరల్ మండల తెలుగుదేశం పార్టీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా అన్న ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాదు మాట్లాడుతూ "కుక్కకు నెయ్యి అంటే ఇష్టం ఉండదు. అలానే




జగన్మోహన్ రెడ్డికి అభివృద్ధి అంటే నచ్చదు. అందుకే 151 సీట్లు ఇస్తే దాన్ని పోగొట్టుకుని చివరకు 11 మిగుల్చుకుని ఇప్పుడు లెవెన్ రెడ్డి అయ్యాడు.ప్రజలు ఇచ్చిన అధికారాన్ని తన అహంకారంతో చేజేతులా జగన్మోహన్ రెడ్డి పోగొట్టుకున్నాడు. రాజకీయాలలో అహంకారం పనికిరాదు. అమరావతి రాజధానిని వ్యతిరేకిస్తూ 'మావిగన్' అంటూ జగన్ వింత ప్రచారం చేస్తున్నాడు.ఎన్టీఆర్ ఆశయాలతో ఏర్పడిన తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తను కూడా ఉన్నతమైన నాయకుడిగా తీర్చిదిద్దే శక్తి, స్వేచ్ఛాయుత వాతావరణం ఉంటుంది. క్రమశిక్షణ, ప్రజలకు సేవ చేయడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం టీడీపీ ప్రధాన లక్ష్యం. నాయకులు కపటత్వం విడనాడి, సహజత్వం అలవర్చుకోవాలి.ప్రజలకు పేదరికాన్ని దూరం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపటమే సీఎం చంద్రబాబు ధ్యేయం. గొల్లపూడి రామరాజ్య నగర్ కాలనీ వాసులకు జెఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో ఫ్లాట్స్ కేటాయింపుతో పాటు, జెఎన్ఎన్యూఆర్ఎం కాలనీ ఫ్లాట్స్ అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు కేటాయింపు కోసం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళాం.హౌసింగ్ శాఖ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ఆ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నాం. తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలను అత్యంత పారదర్శకంగా నియమించాం. ఎక్కడైనా ఏకాభిప్రాయం లేకుంటే పార్టీలో చురుగ్గా ఉండే వారిని నియమించాం. కష్టపడి పని చేసే వారికి పెద్ద పీట వేశాం. సమర్థత, నిజాయితీకి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది.పై టీడీపీ యాప్ ను అందరూ డౌన్లోడ్ చేసుకోవాలి.



# సింగిల్‌గా ఉండటమే ఇష్టం..

## తన రిలేషన్‌షిప్‌పై స్పందించిన రామ్ పోతినేని

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్లలో ఒకరైన రామ్ పోతినేని తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, సింగిల్‌గా ఉండటమే తనకు ఇష్టమని స్పష్టం చేశారు. తన ఈ సింగిల్ స్టేటస్ అనేది కావాలని తీసుకున్న నిర్ణయం కాదని, అది తన వ్యక్తిత్వంలో భాగమని తెలిపారు. చిన్నప్పటి నుంచి ఒంటరిగా ఉండటానికి అలవాటు పడ్డానని రామ్ తెలిపారు. ఖాళీ సమయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తానని, ఆ ఏకాంతం తనకు ఎంతో ప్రశాంతతను ఇస్తుందని వివరించారు. స్నేహితులతో గడపడం ఇష్టమే అయినా, తన కోసం తాను సమయం కేటాయించుకోవడంలోనే ఎక్కువ ఆనందం ఉంటుందన్నారు. అయితే, తన జీవితంలోకి ఎవరైనా వస్తే వారితో సమయం గడపడానికి సిద్ధమేనని, ఒకవేళ ఎవరూ రాకపోయినా ఒంటరిగా మరింత సంతోషంగా ఉంటానని రామ్ పేర్కొన్నారు. సినిమా రంగంలో ఎప్పుడూ వందలాది మందితో కలిసి పనిచేయాల్సి ఉంటుందని, అంతమంది మధ్యలో కూడా తనకంటూ ఓ ప్రత్యేక ప్రపంచాన్ని సృష్టించుకున్నానని అన్నారు. ముఖ్యంగా లాక్‌డౌన్ సమయంలో దాదాపు ఏడాదిన్నర పాటు ఒంటరిగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు.




# మజిల్స్ ఫొటోతో ఫ్యాన్స్‌కు ట్రీట్

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ తన తర్వాతి సినిమా కోసం పూర్తిగా సిద్ధమవుతున్నారు. దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో చేయనున్న భారీ యాక్షన్ చిత్రం కోసం ఆయన కఠోరంగా కసరత్తులు చేస్తున్నారు. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫొటోను పంచుకున్నారు. కెమెరాకు వీపు చూపిస్తూ, కండలు తిరిగిన తన శరీరాన్ని ప్రదర్శిస్తున్న ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫొటోకు "కొన్నది కాదు.. కష్టపడి సంపాదించింది" అని ఎన్టీఆర్ క్యాప్షన్ జోడించారు. దీంతో ప్రశాంత్ నీల్ సినిమాలో ఆయన పాత్ర ఏ స్థాయిలో ఉండబోతుందోనన్న అంచనాలు మరింత పెరిగాయి. 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్, మలయాళ నటుడు బిజూ మీనన్ కూడా నటించనున్నారని సమాచారం. 1969 కాలంలో భారత్, చైనా, భూటాన్ సరిహద్దుల్లో జరిగే ఎమోషనల్ యాక్షన్ కథాంశంతో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది. త్వరలోనే ఈ చిత్రం కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది.

# 'భరతవర్ష: సాగా ఆఫ్ శూల'...

## గోపీచంద్ కొత్త చిత్రానికి పవర్ ఫుల్ టైటిల్

మాస్ హీరో గోపీచంద్ తన 33వ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాకు 'భరతవర్ష : సాగా ఆఫ్ శూల' అనే శక్తివంతమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ, సోమవారం టైటిల్ గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు. ఇందులో గోపీచంద్ మునుపెన్నడూ కనిపించని రీతిలో వారియర్ అవతారంలో ఆకట్టుకున్నారు. భీకర యుద్ధ సన్నివేశాలతో ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం 7వ శతాబ్దం నాటి అవిభక్త భారతదేశంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతోంది. చారిత్రక అంశాలకు పౌరాణిక నేపథ్యాన్ని జోడించి దర్శకుడు సంకల్ప్ రెడ్డి దీన్ని రూపొందిస్తున్నారు. గ్లింప్స్‌లో కనిపించిన గ్రాండ్ విజువల్స్, ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం సినిమా స్థాయిని తెలియజేస్తున్నాయి. గోపీచంద్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్నారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు.

ఈ సినిమాలో గోపీచంద్‌కు జోడీగా రీతూ వర్మ నటిస్తోంది. గత కొంతకాలంగా సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న గోపీచంద్‌కు ఈ భారీ హిస్టారికల్ యాక్షన్ చిత్రం కమ్‌బ్యాక్ ఇస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. విడుదల తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.



# మృణాల్.. నువ్వు తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిరపడాలి: అల్లు అరవింద్

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన లవ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ 'డెకాయిట్'. ఇటీవల విడుదలైన ఈ చిత్రానికి తొలిరోజు మిశ్రమ స్పందన లభించినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధిస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు నాగ్ అశ్విన్, నందిని రెడ్డి, బన్నీ వాసు, స్వప్న దత్‌తో పాటు అల్లు అరవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు, ముఖ్యంగా హీరోయిన్ మృణాల్‌ను ఉద్దేశించి అన్న మాటలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ వేడుకలో అల్లు అరవింద్ మాట్లాడుతూ చిత్ర బృందాన్ని అభినందించారు. హీరో అడివి శేష్‌పై ప్రశంసలు కురిపిస్తూ, "శేష్ నిజంగానే ఒక డెకాయిట్ లాంటి వాడు. ఎందుకంటే మంచి కథలను వెతికి పట్టుకుని, వాటితో ప్రేక్షకుల మనసులను దోచేస్తున్నాడు" అని సరదాగా వ్యాఖ్యానించారు. క్రైమ్ కథకు ప్రేమను జోడించి దర్శకుడు షానిల్ డియో సినిమాను అద్భుతంగా తీశారని, తాను చూసిన ఉత్తమ చిత్రాల్లో ఇదొకటిగా నిలుస్తుందని అన్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ కష్టాన్ని, ఎడిటర్ పవన్ కల్యాణ్ పనితనాన్ని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఇక, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ నటన గురించి మాట్లాడుతూ... "'సీతారామం'లో సీతగా ఎంతగానో ఆకట్టుకుంది. అయితే 'డెకాయిట్'లో సరస్వతి పాత్రలో అంతకంటే పరిణతి చెందిన నటన కనబరిచింది. భావోద్వేగాలను అద్భుతంగా పలికించింది" అని ప్రశంసించారు. అనంతరం ఆమె వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నువ్వు తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిరపడాలి" అని ఆమెను ఆశీర్వదించారు.

గతంలో లావణ్య త్రిపాఠికి కూడా ఇలాగే చెప్పానని, ఆ తర్వాత ఆమె వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకుని తమ ఇంటి కోడలైందని అల్లు అరవింద్ గుర్తుచేశారు. ఆయన మాటలకు మృణాల్ ఠాకూర్ సిగ్గుతో ముసిముసిగా నవ్వడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ఈ వ్యాఖ్యలతో కూడిన వీడియో క్లిప్పులు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "అరవింద్ గారి ఆశీర్వాదం ఫలించి లావణ్య మెగా కోడలైంది.. ఇప్పుడు మృణాల్ కూడా తెలుగింటి కోడలు అవుతుందా?" అంటూ నెటిజన్లు సరదాగా కామెంట్లు చేస్తున్నారు.



# కొత్త లుక్‌లో రామ్ చరణ్...

## 'ఎస్క్వైర్' కవర్‌పై పవర్‌ఫుల్‌గా గ్లోబల్ స్టార్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరోసారి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ప్రఖ్యాత 'ఎస్క్వైర్ ఇండియా' మ్యాగజైన్ లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా మ్యాగజైన్, రామ్ చరణ్‌ను "ప్రస్తుత తరాన్ని ప్రభావితం చేస్తున్న గ్లోబల్ ఫోర్స్" అని, "భారతీయ సినిమాకు ఒక ముఖ్యమైన ముఖచిత్రంగా నిలిచారు" అని అభివర్ణించింది. "రామ్ చరణ్ సినీ ప్రయాణాన్ని సెలబ్రేట్ చేస్తూ, ఆయన్ను మునుపెన్నడూ చూడని సరికొత్త రూపంలో మా కవర్‌పై ఆవిష్కరిస్తున్నాం" అని ఎస్క్వైర్ ఇండియా తన కథనంలో పేర్కొంది. ఈ ఫోటోషూట్‌ను ప్రత్యేకంగా హాంకాంగ్‌లో నిర్వహించినట్లు సమాచారం. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ నుంచి స్వల్ప విరామం తీసుకుని ఆయన హాంకాంగ్‌లో జరిగిన ఈ ఫోటోషూట్‌లో పాల్గొన్నారు. విశేషమేమిటంటే, 'పెద్ది' సినిమా కోసం మెయింటైన్ చేస్తున్న హెయిర్‌స్టైల్‌తోనే ఆయన ఈ షూట్‌లో కనిపించారు. దీంతో ఆయన లుక్‌పై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.




# 'జన నాయగన్' లీక్ కేసు.. ఆరుగురి అరెస్ట్



ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ నటించిన 'జన నాయగన్' సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాల లీకేజీ కేసులో కీలక పురోగతి లభించింది. ఈ కేసులో ఆరుగురు వ్యక్తులను తమిళనాడు సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రెండు రోజుల క్రితమే ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావడం సినీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది.

రూ.500 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలు లీక్ కావడంపై నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ పైరసీ వెనుక 21 మంది హస్తం ఉందని ఆరోపిస్తూ, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆదివారం ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ లీక్ నిర్మాణ సంస్థ నుంచే జరిగిందా లేక బయటి నుంచి హ్యాకింగ్ ద్వారా జరిగిందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

'జన నాయగన్' చిత్రం విడుదలకు ముందే సెన్సార్ వివాదాల్లో చిక్కుకుంది. ఇందులో రాజకీయంగా సున్నితమైన అంశాలు, వివాదాస్పద సన్నివేశాలు ఉన్నాయని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) పలు అభ్యంతరాలు లేవనెత్తడంతో సినిమా విడుదల నిలిచిపోయింది. ఈ నేపథ్యంలోనే సినిమా లీక్ కావడం నిర్మాతలకు మరింత నష్టాన్ని మిగిల్చింది. ప్రస్తుతం ఈ లీక్ వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో, పైరసీ లింకులను వెంటనే తొలగించాలని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ఆదేశించారు.